కాలమ్ దాటని కథ :

# "సంపంగిపూలు"

జంటగా వున్న పెద్ద ఏ. సి. థియేటర్ల ముందు పెద్ద క్లాసు టిక్కెట్లకోసం నిలబడ్డ క్యూల్లోని జనానికి సంపెంగ పూలు అమ్ముతున్నాడు మనిషి.

యంగ్‌మాన్‌గా ముస్తాబై తలకు రంగు వేసిన మధ్య వయస్కుణ్ణి "మీ గరల్ ఫ్రెండ్ కోసం ఓ జత తీసుకోండి సార్!" అన్నాడు నవ్వుతూ పూలమనిషి.

తన వయసు గరల్‌ఫ్రెండ్ ఉండేంత చిన్నదిగా ఉందేమోననుకుని సంతోషించిన ఆ మధ్య వయస్కుడు వెంటనే రెండు సంపెంగలు గప్‌చిప్‌గా కొనేశాడు.

టీన్‌ఏజ్‌లో వున్న కుర్రకారు దగ్గరికెళ్ళిన సంపెంగలవాడు "లవ్ స్టోరీ లాంటి రొమాంటిక్ పిక్చర్ చూస్తూ సంపెంగలు లేకుండానా సార్!" అన్నాడు. ఆ మాటలకు అయిసయిపోయిన కొందరు కుర్రకారు తమాషాగా సంపెంగలు కొన్నారు.



ఇక ఆడవాళ్ళ క్యూలో వున్న ఆడవాళ్ళ దెగ్గరకెళ్ళి "కన్యలంతా ఈ లవ్ స్టోరీ సినిమా చూడటానికి వుత్త చేతులతో వెళ్ళటంలేదు!" అన్నాడు. పెళ్ళయి వయసు మళ్ళిన ఆడంగుల వైపు వెళ్ళి తమను చూసి ఇంకా పెళ్ళికాని కన్యలే అనుకుంటున్నారని కొందరు ఆడంగులు ఎగబడి పూలు కొన్నారు.

ఇలా రోజూ తమాషాగా అబద్ధాలు చెప్పి సొమ్ము చేసుకుంటున్న మనిషిని చూసిన సినిమా రిపోర్టరొకడు "ఏం బ్రదర్! ఇన్ని అబద్ధాలు అందంగా చెబుతున్నావు! పూర్వాశ్రమంలో ఏం చేస్తుండేవాడివి!" అన్నాడు ఆ విషయం కూపీ లాగాలని. వెంటనే ఆ మనిషి "ఒకప్పుడు తెలుగు సినిమాలకు మాటలు. పాటలు వ్రాస్తుండేవాడివి" అన్నాడు. రిపోర్టర్ నోరు తెరిచాడు.

—ఎం. డి. సౌజన్య

తండాలుగా నివసించేవాళ్ళు. కళ్ళకు నదరుగా. కొట్టొచ్చినట్లుండే అలంకరణల్తో. ఆడుతూ. పాడుతూ దగ్గర్లోవున్న బస్తీలకు వస్తారు. తమకి తెలిసినవాళ్ళ ఇళ్ళ ముందూ షాపులముందూ డాన్సు చేస్తారు. డబ్బులిస్తే వెళ్ళిపోతారు. కొందరు కొత్త పాతని లేకుండా అందరి దగ్గరా అడుగుతారు. పరిచితుడు కనబడితే చాలు. బజారనికూడా లేకుండా. కడియంకట్ట ఆడతారు. ఎవరేమి ఇచ్చినా "యాడియే" అని నవ్వుకుంటూ వెళ్తారు.

ఇప్పుడిప్పుడు వీళ్ళు ఈ పద్ధతులకు స్వస్తి చెప్పి. ఈ నేతి బీరకాయ నాగరకతకు లొంగిపోతున్నారు. ఫ్యాషన్ల పేరు మీగ తమ స్వభావసిద్ధమైన అలంకారాలను వొదిలేస్తున్నారు. నాగరికుల్లా చదువుకోవడం. డబ్బు సంపాదించుకోవడం. సంతోషించ దగ్గదేకాని. కుళ్ళులేని ఆటవిక నాగరికతలో వుండే సహజత్వం చచ్చిపోతోంది. కళ్ళు చెదిరే రంగుల మేళవింపుతో వాళ్ళు ఎన్నుకునే బట్టల తీరూ. కోలాహలంగా. సందడిగా సాగిపోయేవాళ్ళ ఆటపాటలు-క్రమంగా తరిగిపోతున్నాయి. కొంతకాలం తర్వాత-అక్కడక్కడా అవశేషాలుగా మాత్రమే మిగిలివున్న కొన్ని ఆటవిక తెగల్లాగే. వీళ్ళు మనకి ఎక్కడో పుస్తకాల్లో తప్ప- కనబడరు. క్రమంగా పట్నాలకు వలస వస్తున్నారు కార్మికులుగానో. రిక్షా డ్రైవర్లగానో. ఇంకా అటువంటి చాలీచాలని బతుకు తెరువు ఏర్పరుచుకొంటున్నారు. తిన్నా. తినకున్నా. ప్రశాంతంగా. ఏ అడవుల పక్కనో మారుమూల గ్రామాల్లోనో గడిచే ఆ జీవిత విధానంనుంచి. ఈ యాంత్రిక జీవనంలోకి తరలి వచ్చినందుకు వీళ్ళకి ఒరిగింది ఆట్టేలేదు-మురికి పేటల్లో నివాసాలు. రోజు కూలి డబ్బులకు వగులుతప్ప! ప్రభుత్వం వారి గిరిజన సంక్షేమాలూ. అభివృద్ధి పథకాలు ఎవరి జేబుల్లో భద్రంగా వుంటాయో జగమెరిగిన సత్యం.

ముదురు నీలంరంగు లాగు చొక్కా. కాన్వాసుటోపి పెట్టుకుని. భుజాన తువ్వాలు చేత తుంటకర్రతో తిరిగే భీక్యా. ఆ వేళ పంచెకట్టి కమీజు వేసుకుని ఎర్రటి ఊలు పూలు కుట్టిన కిర్రు చెప్పులువేసుకున్నాడు. భుజానికి డప్పు తగిలించుకుని మిగత వలు గురితో కలిసి వాయించాడు. డప్పు వాయిద్యం అంత శ్రావ్యంగా వుండదు కానీ. గతి తప్పని ఆ లయ విన్యాసం వింటుంటే. అప్రయత్నంగానే కాలితో నేలమీద అడుగులు వెయ్యాలనో. చేతి వేళ్ళతో దరువు వెయ్యాలనో అనిపిస్తుంది.

గజ్జలు ఘల్లుమంటుండగా. ఆడవాళ్ళు చేసిన డాన్సుతో అరగంట సందడిగావుంది. భాస్కర్ ఇరవై రూపాయలనోటుఇచ్చాడు. "సారు! రేపు బుక్కా. గులాలు. రంగులు దెస్తను. నువ్వు. అమ్మ తయ్యారుండాలె!" అన్నాడు భీక్యా. గుంపులో ఒక పిల్లని చూపించి "ఇగ్గొ గి పోరెనె సారు. నేను లగ్గం జేసుకునేది" అని చెప్పాడు. ఆ పిల్లని లంబాడీ భాషలో ఏదో కసురుకున్నాడు. తల వూపి. సిగ్గుపడి దండం పెట్టింది.

"లక్ష్మి చక్కనిదే భీక్యా!" అంది శ్యామల. లంబాడీలకు వేరే పేర్లున్నా. సాధారణంగా మగవాళ్ళని "నాయకా" అని ఆడవాళ్ళని "లచ్చిమి" అనే అంటారు.

"అవు అమ్మ! గందిగె వీళ్ళ అయ్యకి ఏడునూర్ల పైసలి స్తనన్న. ముసలోడు బద్మాషున్నడు. పదినూర్లు గావాలన్నంట. పెండ్లి అడమాన్నుకు దరకాస్తుబెట్టిన. రాంగనె ఇస్త. గప్పుడే లగ్గం బెట్టుకుంట"

పండగ పొద్దున్నే-వచ్చాడు. ఆడాళ్ళు లేరీసారి. వెంట ఇంకో ఇద్దరు మగాళ్ళు వున్నారు. వస్తూనే భాస్కర్‌మీద బుక్కా గులాం. పీసాల్లో తెచ్చిన రంగులుచల్లాడు. భాస్కర్‌కి ఇచ్చి "అమ్మమీద ఇల్లు" అన్నాడు. శ్యామలకి ఇచ్చాడు. షెడ్లో వున్న ఉమాపతినీ వదల్లేదు.

అంతా రంగుల మయం. ఎవరిముఖాలూ ఆనవాలు పట్టేటట్టులేవు. శ్యామల ఇదివరకు రంగులపండగ చూసిందికాని. ఎప్పుడూ ఇలా రంగుల్లో మునిగిపోలేదు.

శ్యామలా. భాస్కర్-ఒకళ్ళ నొకళ్ళు చూసుకుని ఒకటే పడీపడీ నవ్వటం.

మరునాడు వర్క్ స్పాట్‌లో వుండగా. ఎవరో చెప్పారు- భీక్యా చచ్చిపోయాడని. భాస్కర్ అప్రతిభుడయ్యాడు. ఉమాపతి నోటమాట రాలేదు.

"ఏమయింది?" ఎవరో అడిగారు-ఆ కబురు చెప్పినాయన్ను.

"విన్న హోలిగద! రాత్రి తండలోనె వన్నడు. మబ్బుల్ల పిష్ట కోళ్ళ గుయ్యంగనె లేసి. దొంకన వస్తంటే పాము కాటందుకుంది. తెల్లారలేదాయే. ఎవరు చూస్తరు? మీదంగ ఉరుక్కుంట అచ్చిండు. మర్ల మంత్రానికి. మందుకు బొయ్యేవరికి పానం పాయె!"

మరోక్షణం భాస్కర్ అక్కడుండలేదు. ఆఫీసుకు వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. టేబిల్‌కి కుర్చీకి మధ్య పెట్టుకునే రైటింగ్ పాడ్‌మీద తల ఆన్చుకుని. చాలాసేపు నిశ్శబ్దంగా కూచున్నాడు.

ఎంతటి విష సర్పాన్నైనా భయపడక చేతుల్తోపట్టి దాన్ని హతమార్చేదాకా ఆడించే భీక్యా. ఆ విషప్పురుగు వాతబడే మరణించాడు.